కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

- ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల
- కస్తూర్బా, ఆదర్శ స్కూళ్ల తనిఖీ

మల్లాపూర్, మార్చి 4: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పిలుపునిచ్చారు. సోమవారం మల్లాపూర్ కస్తూర్బా బాలికల, ఆదర్శ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అం దిస్తున్న భోజనం, మౌలిక వసతులు, పాఠశాలల్లో సమస్యలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను సిబ్బంది అందించాలన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయన వెంట జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, కొమ్ముల జీవన్‌రెడ్డి, బొక్కల నాగరాజు, క్యాతం జీవన్‌రెడ్డి ఉన్నారు.

ఉచిత విద్యుత్ ఘనత కాంగ్రెస్‌దే

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- అంబారిపేటలో గృహజ్యోతి ప్రారంభం

అంబారిపేటలో లబ్ధిదారుకు జీరో బిల్లు అందిస్తున్న విప్ శ్రీనివాస్

కథలాపూర్, మార్చి 4: అటు సాగు..ఇటు గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అంబారిపేటలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. వినియోగదారుల ఇండ్లకు వెళ్లి జీరో బిల్లు రశీదులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులతో పాటు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. గృహజ్యోతి పథకంలో మండలంలో 18 వేల మంది విద్యుత్ వినియోగదారులకు లబ్దిచేకూరుతుందన్నారు. దూలూర్‌కు చెందిన సాదుల ధర్మేందర్ విద్యుత్ ప్రమాదంలో మృతిచెందగా రూ. 5 లక్షల పరిహారం చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. ఇక్కడ ఎంపీపీ జవ్వాజి రేవతి, ట్రాన్స్‌కో డీఈ తిరుపతి, ఏడీఈ రఘుపతి, ఏఈలు జమీల్‌పాషా, భూమేశ్వర్, కాంగ్రెస్ నాయకులు కాయితి నాగరాజు, తొట్ల అంజయ్య, పులి హరిప్రసాద్, కల్లెడ గంగాధర్, గడ్డం చిన్నారెడ్డి, జవ్వాజి ఆదిరెడ్డి, జవ్వాజి రవి ఉన్నారు.

అర్హులందరికీ గృహజ్యోతి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- బుడగజంగాల కాలనీలో జీరో బిల్లుల పంపిణీ

జగిత్యాల, మార్చి 4: అర్హులందరికీ గృహజ్యోతి వర్తింపజేస్తామని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రకటించారు. సోమవారం జగిత్యాల బుడగజంగాల కాలనీలో ఫ్రీ కరెంట్ స్కీంను ప్రారంభించారు. పలువురి లబ్ధిదారులకు జీరో బిల్లులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లోనే మహిళలకు ఫ్రీ బస్ జర్నీ కల్పించామని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. త్వరలోనే పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ ఆడబిడ్డకు ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తున్నామని చెప్పారు. సాగుకు నిరంతర కరెంట్ సరఫరా చేస్తామని పేర్కొన్నారు. 200 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ వినియోగిస్తే గృహజ్యోతి వర్తించదని, తప్పనిసరిగా బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రూ.500కే ఉచిత గ్యాస్ సిలిండర్ సరఫరా కోసం ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ. 6 వేలు చెల్లించనున్నామని, గృహజ్యోతి కింద రూ.12 వేలు, వెరసీ మొత్తంగా కుటుంబానికి రూ.18 వేల లబ్ధి చేకూరుతుందని చెప్పారు. సమ్మక్క సారలక్క జాతర సందర్భంగా 80 లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించున్నారని తెలిపారు. గృహలక్ష్మి కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.6లక్షల చొప్పున చెల్లిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని వారు మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, ఆర్డీవో మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యనారాయణ ఉన్నారు.

జగిత్యాల: లబ్ధిదారుకు జీరో బిల్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్

పేదల అభ్యున్నతికే ఆరు గ్యారెంటీలు

ధర్మపురి,మార్చి4: పేదల అభ్యున్నతికే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యత్ పథకాన్ని ధర్మపురి ముదిరాజ్ కాలనీలో సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దశల వారీగా ఆరు గ్యారెంటీలను పక్కాగా చేస్తామన్నారు. వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. తహసీల్దార్ కృష్ణచైతన్య, బల్దియా కమిషనర్ శ్రీనివాస్, ఎస్ఈ సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేముల నాగలక్ష్మి, జక్కుపద్మ, సంగనబట్ల సంతోషి, గరిగె అరుణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, నాయకులు సింహరాజు ప్రసాద్, మొగిలి, తిరుపతి, మహేశ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'గృహజ్యోతి'ని సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి,మార్చి 4: గృహోపయోగ వినియోగదారులు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల పిలుపునిచ్చారు. సోమవారం మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్రూం, అర్బన్ హౌసింగ్ కాలనీల్లో గృహజ్యోతి పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ఉద్దేశం మంచిదేనని, అర్హులందరూ వినియోగించుకోవాలని సూచించారు. విద్యుత్ విభాగం డీఈఈ తిరుపతి మాట్లాడుతూ నియోజకవర్గంలో 93,065 గృహ సర్వీసులకు గాను 47,997 మంది వినియోగదారులకు గృహజ్యోతి కింద లబ్ధిపొందనున్నారని తెలిపారు. కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్ ఫర్జాన బేగం, షాకీర్ సిద్దికి, ఏడీఈ మనోహర్, ఏఏవో శంకర్, ఏఈలు రవి, అమరేందర్, నవీన్ బీఆర్ఎస్ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యమివ్వాలి

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మార్చి 4: ప్రజావాణిలో వచ్చే సమస్యలకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 50 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. అధికారులు శాఖలవారీగా దరఖాస్తులను పంపించి పరిష్కరించాలని సూచించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, మధుసూదన్, ఆనంద్‌కుమార్, ఎన్. శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు పాల్గొన్నారు.

కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా వినోద్ ఎంపికపై హర్షం

- కొడిమ్యాలలో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

కొడిమ్యాల, మార్చి 4: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా వినోద్‌కుమార్‌ను ప్రకటించడంపై మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పటాకలు కాల్చి నినాదాలు చేశారు. వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వేంకటేశంగౌడ్, నాయకులు నేరేళ్ల మహేశ్, పర్లపల్లి అనందం, అంకం రాజేశం, రాచకొండ చంద్రమోహన్, దికొండ సంతోష్, చంద్రశేఖర్, రాకేష్, మహేష్ ఉన్నారు.

నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాధితులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శ

పోతారంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సంజయ్

సారంగాపూర్, మార్చి4: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మల్యాల జలపతి తండ్రి నర్సయ్య మృతి చెందగా సోమవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. బీర్‌పూర్ మండలంలోని రేకులపల్లిలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మేడి రాజయ్య తండ్రి చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అలాగే కొల్వాయి, తుంగూర్, బీర్‌పూర్ గ్రామాల్లో పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పలువురు అనారోగ్య బాధితులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, నాయకులు కొల్ముల రమణ, ఢిల్లీ రామారావు, శ్రీనివాస్ రావు, రామకిష్టు గంగాధర్, సాయి, రాజేశ్, రవి, జలపతి, చంద్రయ్య, మల్లేశ్, శంకర్, శ్రీనివాస్ రావు, కృష్ణారావు, వెంకటేశ్వర్ రావు, రమేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళా సాధికారత

మాట్లాడుతున్న అశ్విని

జగిత్యాల టౌన్, మార్చి 4: విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని జిల్లా మహిళా సాధికారత జిల్లా కో-ఆర్డినేటర్ అశ్విని అన్నారు. సోమవారం జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ అశ్విని మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం బేటి బచావో బేటి పడావో గురించి వివరించారు. సఖీ లీగల్ కౌన్సిలర్ లావణ్య మహిళా హక్కులు, రక్షణల గురించి వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ సోషల్ వర్కర్ రజిత, జగిత్యాల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మసూర్ సుల్తానా, డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వీ జమున, డాక్టర్ పడాల తిరుపతి తదితరులు ఉన్నారు.

6న ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ సందర్శన

మల్లాపూర్,మార్చి 4: ముత్యంపేటలోని మూతపడిన చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ఈ నెల 6న కర్మాగారం సందర్శనకు రానున్నట్లు చెరకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణ రెడ్డి తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కమిటీ సభ్యులకు ఈ ప్రాంత రైతులు సమస్యలను విన్నవించాలని కోరారు. పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ నాయకులు వాకిటి సత్యంరెడ్డి, తుల రాజేందర్‌రావు, గురిజెల రాజిరెడ్డి, వంగ అశోక్ ఉన్నారు.

ఆలయాలకు విరాళం అందజేత

కొడిమ్యాల, మార్చి 4: మండలకేంద్రంలో గుండ్రప్ప శివాలయ పునర్నిర్మాణానికి రూ. 10 వేలు, పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి రూ. 5 వేలను ఫ్రెండ్స్ స్టార్ యూత్ సభ్యులు విరాళమిచ్చారు.

ప్రేమించాలని యువతికి వేధింపులు..

- ఇంట్లోకి చొరబడి కుటుంబ సభ్యులపై కత్తితో యువకుడి దాడి
- ఎదురుదాడిలో యువకుడి దారుణ హత్య
- మల్యాల మండలం తక్కళ్లపల్లిలో సంచలనం

మల్యాల, మార్చి 4 : ఒకే సామాజిక వర్గం.. పైగా దూరపు బంధువులు కావడంతో ప్రేమించాలని ఓ యువతిని వేధించిన ఘటనలో యువకుడు సదరు యవతి కుటుంబ సభ్యుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. యువకుడు సైతం కత్తితో దాడి చేయడంతో యువతి కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామంలో సంచలనం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన భోగ మహేశ్(25) ప్రస్తుతం వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. అతనికి దూరపు బంధువు అయిన మల్యాల మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాలని వెంటపడడంతో ఆమె తన కుటుంబ సభ్యులకు తెలిపింది. ఈ క్రమంలో వారు మల్యాల పోలీస్‌స్టేషన్‌లో సైతం ఇటీవలే ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ మహేశ్‌లో మార్పు రాకపోగా సోమవారం పెగడపల్లి నుంచి సోమవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో బయల్దేరి తక్కళ్లపల్లిలోని సదరు యువతి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో కాసేపు మహేశ్‌కు, ఆమె కుటుంబ సభ్యులకు వాదోపవాదాలు జరిగాయి. తర్వాత మహేశ్ తనవెంట తెచ్చుకున్న కత్తితో యువతి తాత అయిన అనందాసుల నర్సయ్యను చాతిలో పొడవడంతో పాటూ ఆమె తల్లి అయిన భైరి సత్తవ్వ తొడపై, యువతి తమ్ముడు మనోజ్ చేతిపై పొడిచాడు. దీంతో అప్రమత్తమైన ఆమె కుటుంబ సభ్యులు ప్రతిఘటించి తమ ఇంటి ఆవరణలో గల బండరాయి తీసుకుని మహేశ్ తలపై బాదడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. యువతి కుటుంబ సభ్యులకు సైతం తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 ద్వారా జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు. హత్య జరిగిన విషయం తెలిసిన వెంటనే మల్యాల సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ అబ్దుల్‌రహీం ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్షతగాత్రులను, మృతదేహాన్ని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ జగిత్యాల ఏరియా దవాఖానకు వెళ్లి పరిశీలించారు. మహేశ్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సదరు యువతితో కలిపి ఐదుగురిపై కేసు నమోదు చేశామని, సదరు యువతి కుటుంబ సభ్యులు సైతం ఫిర్యాదు చేసినట్లు మల్యాల సీఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

భోగ మహేశ్

అభివాదం చేస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల, మార్చి 14: ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య విజ్ఞప్తిచేశారు. జగిత్యాల ఎస్‌వీఎల్‌ఆర్ గార్డెన్స్‌లో సంఘం జిల్లా అధ్యక్షులు బాదినేని రాజేందర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి రాజ్‌కుమార్ పటేల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. దీటి అంజ య, సిరిపురం రాజేశం, కార్యదర్శి భారతపు లింగారెడ్డి, అమిరిశెట్టి మల్లారెడ్డి, మార్గం నర్సారెడ్డి, అంగలి రాజన్న, ములాసపు రాజన్న, సలహాదారులు హరి అశోక్‌కుమార్, వొడ్నాల రాజశేఖర్, ఖిలాగడ్డ గంగన్న, చిట్ల రవి, చెదలు సత్యనారాయణ, పడాల తిరుపతి, జంగిలి చంద్రమౌళి, మరాఠీ సత్తన్న, కొమిరెడ్డి లింగారెడ్డి, పాము సత్యనారాయణ, నాగరాజు, రాజేందర్, రామిడి మల్లయ్య, మామిడి సాగర్, రాష్ట్ర అధ్యక్షుడు ఎడ్ల రవి పాల్గొన్నారు.

'ప్రగతి'లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

విజేత జట్లకు ట్రోఫీలను ప్రదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రాయికల్, మార్చి 4: రాయికల్ ప్రగతి ఉన్నత పాఠశాల స్పోర్ట్స్ గ్రౌండ్‌లో సోమవారం ఘనంగా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా, ఒలింపిక్ పతకాన్ని ఎగురవేసి కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు మెడల్స్‌తో పాటు విన్నర్, రన్నర్ ట్రోఫీలను ప్రజాప్రతినిధులు అందజేశారు. విద్యార్థినుల పిరమిడ్స్, సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. మున్సిపల్ చైర్మన్ హన్మాండ్లు, తహసీల్దార్ ఖయ్యూమ్, జడ్పీటీసీ జాదవ్ అశ్విని, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ రోడ్డుపై స్తంభాల తొలగింపు

- 'నమస్తే' కథనానికి స్పందన

పెగడపల్లి: మార్చి 4: పెగడపల్లిలో ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా స్తంభాలను తొలగించారు. 'రోడ్డు వేశారు...స్తంభాలు తీయరూ' శీర్షికన ఫిబ్రవరి 22న నమస్తే తెలంగాణ లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంబాలను తొలగించారు. స్తంభాలు తొలగింపుతో ప్రయాణ ఇక్కట్లు తప్పాయని వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తెచ్చిన నమస్తేకు కృతజ్ఞతలు చెబుతున్నారు.

పెగడపల్లి ఠాణా సమీపంలో రోడ్డు పక్కకు వేసిన విద్యుత్ స్తంభాలు

పసుపు @ 15,111

మెట్‌పల్లి మార్కెట్‌లో రికార్డు ధర

మెట్‌పల్లి, మార్చి 4 : మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో పసుపు కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. రోజురోజుకూ పైపైకి చేరుతున్న ధరలతో రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం క్వింటాల్‌కు గరిష్ఠంగా ₹15, 111 పలికింది. పసుపు కాడి (కొమ్ము)కు ఈ ధర పలుకడం గడిచిన ఐదేళ్లలో ఇదే తొలిసారి కాగా, కనిష్ఠంగా ₹4,012వేలు వచ్చింది. పసుపు గోళ (మండ)కు గరిష్ఠంగా ₹13,001, కనిష్ఠంగా ₹3 వేలు, పసుపు చూరకు గరిష్ఠంగా ₹11,905, కనిష్ఠంగా ₹3 వేలు పలికింది. ప్రస్తుత సీజన్‌లో మార్కెట్‌లో ఇప్పటి వరకు 8,757 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగినట్లు మార్కెట్ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

అంజన్న ఆలయ ఉద్యోగులపై విజిలెన్స్ ఆరా

మల్యాల, మార్చి 4 : కొండగట్టు అంజన్న ఆలయ ఉద్యోగుల వివరాలపై పోలీస్ విజిలెన్స్ సిబ్బంది ఆరా తీశారు. సోమవారం ఆలయ కార్యాలయానికి వచ్చి సన్నిధానంలో దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులు, ఇతర ఆలయాల నుంచి వచ్చిన ఉద్యోగుల సమాచారం సేకరించారు. ఉద్యోగుల పేర్లు, నియామకం తేదీలు, బదిలీపై వచ్చారా..? ఉద్యోగం వచ్చినప్పటి నుంచి ఇక్కడే కొనసాగుతున్నారా..? ఇలా అనేక అంశాలను పరిశీలించారు. ఆలయంలో పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు వివరాలు సేకరించినట్లు తెలిసింది.

కుట్టుమిషన్లు పంపిణీ

మల్యాల, మార్చి 4: తాటిపల్లికి చెందిన 28 మంది మహిళా సభ్యులకు ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్ఐ అబ్దుల్ రహీం, ఎంపీడీవో స్వాతి చేతుల మీదుగా సోమవారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఎంపీవో వాసవి, ఎంపీటీసీ అనిత, మాజీ ఎంపీపీ ఆనందరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎనుగందుల రజని, బింగి జ్యోత్స్న, ఫాతి మానగర్ అడో రేషన్ సొసైటీ డైజో, మర్రి మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, రూప, రమేశ్, స్రవంతి, పద్మజ, సరిత, జమున, మౌనిక ఉన్నారు.

నేడు సమావేశం

ధర్మపురి,మార్చి4: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా అధ్యక్షతన మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 20 నుంచి13 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నామని చెప్పారు. సమావేశానికి ప్రభుత్వ విప్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు.

కరాటేలో విద్యార్థుల సత్తా

కోరుట్ల, మార్చి 4: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 3న వేములవాడ మహాలింగేశ్వర గార్డెన్స్‌లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఒపెన్ కరాటే చాంపియన్‌షిప్ -2024 పోటీల్లో విద్యార్థులు 18 పతాకాలు సాధించినట్లు కోచ్ అల్లె రమేశ్ సోమవారం తెలిపారు. వీరికి కరాటే చీఫ్ వసంత కుమార్, నిర్వాహకులు మన్నన్ పతకాలు అందజేశారు.

కేపీఎల్ టోర్నీ విజేత సన్‌రైజర్స్

కోరుట్ల, మార్చి 4: పట్టణంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ సీజన్ - 4 క్రికెట్ టోర్నీ విజేతగా సన్ రైజర్స్ జట్టు నిలిచింది. నెల రోజుల పాటు సాగిన కేపీఎల్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ సోమవారం జరిగింది. సన్ రైజర్స్ జట్టు రాయల్ కింగ్స్‌పై విజయం సాధించింది. విజేతకు ఫ్రైజ్ మనీ ద్వారా రూ. 70 వేలతో పాటు ట్రోఫీని, రన్నరప్ జట్టుకు రూ. 35 వేల ఫ్రైజ్ మనీ బీ ఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్ చేతుల మీదుగా అందజేశారు. ఇక్కడ నిర్వాహకులు మోయిజ్, షబ్బీర్, మోసిన్, నేతలు చంద్రశేఖర్, సత్యం, శివకుమార్, బారీ, సలీం ఫారుఖీ, బాలరాజు, రఫీ, అబూబకర్, అస్లాం ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగిత్యాల రూరల్, మార్చి4: మండలంలోని కల్లెడ సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్, 11కేవీ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2:30 వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో అధికారి సురేందర్ సోమవారం తెలిపారు. కల్లెడ సబ్‌స్టేషన్ పరిధిలోని అనంతారం, గుర్రాజ్‌పల్లి, తక్కళ్లపల్లి, సంఘంపల్లి, సోమన్‌పల్లి, హబ్సిపూర్, కల్లెడ గ్రామాలకు కరెంట్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు.

సారంగాపూర్, మార్చి4: పెంబట్ల ఫీడర్ పరిధిలో మంగళవారం మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సతీశ్ పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT : SIRCILLA
I.A.No. 409 of 2023
In
O.S.No. 24 of 2018
Between:-
Ranganayakula Bhargavee & 20 others ...Pet/Plaintiffs
AND
Ranganayakula Purushothm & others ...Respt/Defendants
To,
Parankusham Sathavva, w/o Venkatswamy, H.No. 7-7-115, Near Om Sai Hospital, Jammigadde, Jagityal.
Take notice that the above named plaintiffs have instituted the above suit against the Respt/Defendant No. 1 & others seeking partition of the agricultural lands bearing Sy.Nos. 782, 783 and 784 measuring Ac: 0-10, Ac: 2-31 and Ac: 2-11, situate at Sircilla Town. You being class II heir of Ranganayakula Singaiah the above I.A No. 409/2023 has been filed for your inpleadment in the above case as proposed defendant No. 22, the same stands posted on 6-03-2024 for hearing.
You are hereby required to be present on 06-03-2024 either personally or through your counsel before the aforesaid court at 10:30 AM failing which the matter will be heard in your absence and appropriate orders be passed by the Hon'ble court.
" By order of the Court "
Sd/- G. Bhaskar Reddy B.Com., LL.B
Advocate. Siricilla. Cell: 98666 82343

SBI బస్టాండ్ శాఖ-20141 ధర్మపురి-505425
స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)
దిగువ సంతకందార